# గిగ్ వర్కర్లు.. రేవంత్‌ను మరిచిపోరు బ్రో!




గిగ్ వర్కర్.. ఈ పేరు కొత్తగా ఉన్నా.. అందరికీ సుపరిచితమే. ఆన్ లైన్ ఫ్లాట్‌ఫామ్‌ల ద్వారా ఆర్డర్ ఇచ్చే పదార్థాలను.. వెజిటబుల్స్‌ను సమయం మీరకుండా ఇంటి ముందుకు తీసుకువచ్చే వారే.. గిగ్ వర్కర్స్. ఒక్క హైదరాబాద్‌లోనే వీరి సంఖ్య లక్ష మంది వరకు ఉందని నీతి ఆయోగ్ ఇటీవల వెల్లడించిన విషయం. ఇక, రాష్ట్ర వ్యాప్తంగా మరో రెండు లక్షల మంది వరకు ఉన్నారని లెక్క వేసింది. వీరు.. జొమాటో, బ్లింకిట్, స్విగ్గీ, ఉబర్ సహా పలు ఆన్‌లైన్ ఆధారిత కంపెనీల ద్వారా సమయానికి అనుగుణంగా ప్రజలకు సేవలు అందిస్తున్నారు. అయితే.. ప్రైవేటు కంపెనీల తరహాలోనే వీరి శ్రమ కూడా దోపిడీకి గురి అవుతున్నట్టు గుర్తించిన కేంద్ర ప్రభుత్వం కొన్నాళ్ల కిందటే వీరి సంక్షేమానికి అనుకూలంగా.. కంపెనీల నుంచి వీరికి పారదర్శక రుసుములు, జీతాలు, బీమా వంటివి అందేటా చర్యలు తీసుకోవాలని కోరింది. ఈ క్రమంలో చట్టాలు చేయాలనికూడా సూచించింది. దీంతో జార?ండ్, రాజస్థాన్, తమిళనాడు వంటివి ఆదిశగా దృష్టి పెట్టాయి. అయితే.. తాజాగా తెలంగాణ ప్రభుత్వం ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి వీరిపై మరింత ఎక్కువగా దృష్టి పెట్టారు. ఇతర రాష్ట్రాల్లో ఉన్న నిబంధనలు, నియమాలను అధ్యయనం చేసి.. మరింత పక్కాగా ముసాయిదా బిల్లునురెడీ చేశారు. తాజాగా జరిగిన మంత్రి వర్గ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ఆయా నిబంధనలను మంత్రులకు వివరించారు. దీనిని వచ్చే శీతాకాల అసెంబ్లీ సమావేశాల్లోసభలో ప్రవేశ పెట్టి ఆమోదించనున్నారు. అనంతరం గవర్నర్ ఆమోదంతో ఈ బిల్లు చట్టం గా మారనుంది. అయితే.. ఈ బిల్లులో పేర్కొన్న అంశాలు.. గిగ్ వర్కర్ల కష్టాన్ని బాగానే గుర్తించినట్టు కనిపిస్తోంది. ఇప్పటి వరకు ఎలాంటి భద్రతా లేని గిగ్ వర్కర్లకు ఈ బిల్లు రక్షణ ఛత్రంగా మారుతుందని మంత్రులు అభిప్రాయపడ్డారు. దీంతో గిగ్ వర్కర్లు ముఖ్యమంత్రిని మరిచిపోలేరని.. జీవితాంతం గుర్తు పెట్టుకుంటారని వ్యాఖ్యానించారు.

**ముసాయిదా బిల్లులో నిబంధనలు ఇవీ..** గిగ్ వర్కర్ల సమస్యల పరిష్కారానికి చట్టబద్ధమైన యంత్రాంగం ఏర్పాటు చేస్తారు. వీరికి చట్టపరమైన గుర్తింపు లభిస్తుంది. కార్మికులుగా వీరిని రాష్ట్ర ప్రభుత్వ కార్మిక శాఖ గుర్తిస్తుంది.

ఈ శాఖ ద్వారా అందించే పథకాలన్నీ వీరికి అందనున్నాయి. కార్మిక శాఖ మంత్రి ఛైర్మన్‌గా 20 మంది సభ్యులతో ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేస్తారు. గిగ్ వర్కర్లకు సురక్షితమైన పని పరిస్థితులు హక్కుగా ఏర్పడతాయి. వేతనం, కమీషన్ చెల్లింపులు, రేటింగ్‌లు పారదర్శంగా అందుతాయి. గిగ్ వర్కర్ల పేర్ల నమోదు తప్పనిసరి. కంపెనీలు 60 రోజుల్లోపు కార్మికుల డేటాను ప్రభుత్వానికి అందించాలి. గిగ్ వర్కర్లకు సంక్షేమ నిధి ఏర్పాటు చేస్తారు. దీనిలో కంపెనీలుంప్రభుత్వ వాటా ఉంటుంది. గిగ్ వర్కర్ మరణించినా, ప్రమాదం జరిగినా ఆర్థిక సాయం చేస్తారు.గిగ్ వర్కర్లను తొలగించాలంటే 7 రోజుల నోటీసు తప్పనిసరిగా ఇవ్వాలి.

# ట్రాఫిక్ చలానాలపై కేంద్రం కొత్త రూల్ అందులో ఏముంది?



ట్రాఫిక్ ఉల్లంఘనలకు చలానాలు విధించటం తెలిసిందే. ట్రాఫిక్ నియంత్రణ కంటే చలానాలు వేసే అంశం మీదే ట్రాఫిక్ పోలీసులు ఎక్కువగా ఫోకస్ చేస్తారన్నది తెలిసిందే. వాహనాల మీద పడే చలానాల్ని పట్టించుకోకుండా, తమకు తోచినట్లుగా వ్యవహరించే వాహనదారులకు దిమ్మతిరిగే షాకిస్తూ కేంద్రం కొత్త నిబంధనల్ని తీసుకొచ్చేలా కసరత్తు చేస్తోంది. ఇందులో కీలకమైనది ఐదు చలానాల్ని నిర్ణీత కాలవ్యవధిలో క్లియర్ చేయకుంటే వాహనాన్ని స్వాధీనం చేసుకోవటమే కాదు.. అవసరమైతే డ్రైవింగ్ లైసెన్సు రద్దు చేసేలా చర్యలు తీసుకునేందుకు కేంద్రం కసరత్తు చేస్తోంది. ఇందుకోసం ఇప్పటికే ఉన్న నిబంధనల్ని మర్చేందుకు వీలుగా కేంద్రంలోని మోడీ సర్కారు ప్రయత్నం చేస్తోంది. సెంట్రల్ మోటారు వెహికిల్స్ రూల్స్ 1989లోని కొన్ని నిబంధనలకు కీలక సవరణల్ని ప్రతిపాదించింది కేంద్ర రవాణా శాఖ. పాత చట్టంలో చలానాలపై చర్యలకు సంబంధించిన విధివిధానాలు సరిగా లేకపోవటంతో.. ఇప్పుడు కఠిన నిబంధనల్ని తీసుకొచ్చే ప్రయత్నం చేస్తోంది. ఇందులో భాగంగా డ్రాఫ్టు రూల్స్ ఫ్రేమ్ చేసి నోటిఫికేషన్ ను విడుదల చేసింది. ఇందులో పెండింగ్ చలానాలు.. అలాంటి వారిపై తీసుకోవాల్సిన చర్యల అంశాన్ని ప్రస్తావించారు. నిబంధనల్ని ఉల్లంఘిస్తే వాహనదారుకు సంబంధిత అధికారులు మూడు రోజుల్లోగా ఎలక్ట్రానిక్ రూపంలో నోటీసులు జారీ చేయాల్సి ఉంటుంది. అంతేకాదు..ఫిజికల్ రూపంలో నోటీసులు పంపాలని నిర్ణయించారు. ఇందుకు పదిహేను రోజులు గడువు విధించటం గమనార్హం. ఈ ముసాయిదాలోని అంశాలపై ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా.. సూచనలు చేయాలన్నా ఢిల్లీలోని రహదారి రవాణా మంత్రిత్వ శాఖలోని అదనపు కార్యదర్శికి పంపొచ్చని కేంద్రం పేర్కొంది. మోటారు వెహికిల్ యాక్టు ప్రకారం ఒక వాహనంపై ఐదు.. అంతకంటే ఎక్కువ చలానాలు జారీ అయితే డ్రైవింగ్ లైసెన్సును సస్పెండ్ చేయొచ్చు. ఇప్పటికే ఉన్న రూల్స్ కంటిన్యూ అవుతాయి. ప్రస్తుతం ఉన్న నిబంధన ప్రకారం 90 రోజుల్లో చలాన్ కట్టాలి. కొత్త రూల్ చలానా చెల్లింపు గడువు 45 రోజులకు తగ్గించారు. చలానాలు ఆలస్యం చేస్తే.. ఆ వాహనంపై రవాణా శాఖ ఎలాంటి లావాదేవీల్ని ఒప్పుకోదు. దీంతో.. దాన్ని ఎవరికి అమ్మలేరు. లైసెన్సులో అడ్రస్ మార్పుతో పాటు రెన్యువల్ కూడా కుదరదు. చలానా కట్టకపోతే వాహనాన్ని స్వాధీనం చేసుకునే అధికారం పోలీసులకు ఉంటుంది. ప్రస్తుతం చలానాలు వాహన యజమాని పేరుతో వచ్చేవి. ఇకపై డ్రైవింగ్ చేసే సమయంలో యజమానికి బండి నడపలేదని నిరూపిస్తే.. డ్రైవింగ్ చేసిన వారిపై చలానాలు విధిస్తారు.

# నెలకు రూ.9 లక్షల జీతం ఆఫర్.. అయినా ఖాళీగా 5వేల పోస్టులు

రోటీన్ కు భిన్నమైన అంశాల్ని ప్రస్తావిస్తూ.. తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేసే ప్రతి పోస్టుపైనా మీడియానే కాదు.. సోషల్ మీడియా సానుకూలంగా స్పందించే పరిస్థితి. ఇంతకూ ఆ పెద్దమనిషి మరెవరో కాదు.. ప్రముఖ వ్యాపారవేత్త ఆనంద్ మహీంద్రా. తాజాగా ఆయనో కీలక ట్వీట్ చేశారు. వైట్ కాలర్ ఉద్యోగాల్ని ఏఐ లేకుండా చేస్తుందని అందరూ భయపడుతున్నారు కానీ.. నైపుణ్యం కలిగిన శ్రామికుల కొరతగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా దిగ్గజ ఆటోమొబైల్ సంస్థ ఫోర్డ్స్ సీఈవో జిమి ఫార్లే పాడ్ కాస్ట్ ను ఉటంకించటం ద్వారా.. తానేదో అల్లాటప్పాగా ట్వీట్ చేయటం లేదని.. సరైన సాక్ష్యాన్ని.. ఆధారాన్ని చూపిస్తున్నట్లుగా చెప్పాలి. ఇంతకూ ఈ పాడ్ కాస్ట్ లో ఉన్న ఆశ్చర్యకరమైన అంశం ఏమంటే.. తమ సంస్థలో 5వేల మెకానిక్ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని ఫోర్డ్ సీఈవో పేర్కొన్నారు. ఈ పోస్టులకు వార్షికంగా రూ.కోటి ఆఫర్ చేసినా.. ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ కాలేదని పేర్కొన్నారు. అమెరికా వ్యాప్తంగా ప్లంబింగ్.. ఎలక్ట్రికల్.. ట్రక్కింగ్.. ఫ్యాక్టరీ రంగాల్లో పది లక్షలకు పైగా జాబ్స్ ఖాళీగా ఉన్న విషయాన్ని పేర్కొన్నారు. ఇవేమీ ఫ్యూచర్ లో ఉండే ఖాళీలు కావని.. వర్తమానంలో జరుగుతుందని చెప్పటం ద్వారా.. మనం ఫోకస్ చేయని పలు అంశాలు ఉన్నట్లుగా చెప్పాలి.



దశాబ్దాలుగా డిగ్రీలు.. డెస్క్ ఉద్యోగులను ఉన్నతంగా భావిస్తూ రావటం.. నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తిని పట్టించుకోకపోవటంతో ఇప్పుడీ పరిస్థితి ఏర్పడిందని చెప్పటం గమనార్హం. అంతే కాదు.. ఈ రంగాలకు చెందిన ఉద్యోగాల్ని ఏఐ ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్వహించలేదని సదరు పాడ్ కాస్ట్ లో పేర్కొన్నారు. సమాజంలో కలల కెరీర్ గా భావించే వాటికి సంబంధించి సమూలంగా మార్పులు చూడబోతున్నట్లుగా పేర్కొన్నారు. ఇప్పుడు నడుస్తున్న ధోరణి ఇదేలా కంటిన్యూ అయితే.. ప్రపంచాన్ని నిర్మించగల.. మరమ్మతు చేయగల.. నడిపించగల వ్యక్తులే ఏఐ యుగంలో అతి పెద్ద విజేతలుగా నిలుస్తారని చెబుతున్నారు. ఈ పరిణామంపై ఆనంద్ మహీంద్రా తనదైన శైలిలో పేర్కొన్నారు. "పోరాటం ద్వారా కార్మికులు పైకి వస్తారని కార్ల్ మార్క్స్ ఊహించారు. కానీ.. నైపుణ్యం.. కొరత వంటి కారణాలతో వారు ఎదుగుతారని ఊహించలేదేమో. హింస ద్వారా కాకుండా.. శ్రామిక నైపుణ్యాల ద్వారా ఏర్పడిన విప్లం ఇది' అంటూ పేర్కొన్న పోస్టు ఇప్పుడు అందరిని ఆకర్షిస్తోంది. అగ్రరాజ్యంలో రానున్న రోజుల్లో ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయన్నవిషయాన్ని కళ్లకు కట్టినట్లుగా ఆనంద్ మహీంద్రా చెప్పేశారని చెప్పాలి.

# గ్రో అధినేత రైతుబిడ్డ.. ఐపీవోతో రూ.లక్షకోట్ల విలువ దాటేసింది

ఇటీవల కాలంలో ఐపీవోకు వచ్చి మార్కెట్ అటెన్షన్ తనవైపు తిప్పుకునేలా చేసిన షేర్లు కొన్ని ఉన్నాయి. అందులోనూ స్టాక్ మార్కెట్ లో లిస్ట్ అయి.. దూసుకెళ్లటం.. అందులో మదుపు చేసిన మదుపర్లలో ఆనందాన్ని నింపటం అందరికి సాధ్యం కాదు. ఈ విషయంలో ఆన్ లైన్ స్టాక్ బ్రోకింగ్ కంపెనీ గ్రో మాతృసంస్థ బిలియన్ బ్రెయిన్స్ గ్యారేజ్ వెంచర్స్ షేరు మార్కెట్ లో దూసుకెళుతున్న వేళ.. అరుదైన రికార్డును తాజాగా సొంతం చేసుకుంది. గ్రో లిస్టింగ్ తో స్టాక్ మార్కెట్ లో మరో బిలియనీర్ గా అవతరించారు. అంతేకాదు గ్రో మార్కెట్ విలువ రూ.లక్ష కోట్ల మార్కును దాటేసింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ లో గ్రో షేరు 20 శాతం అప్పర్ సర్క్యూట్ తో రూ.178.23 వద్ద ముగిసింది. దీని ప్రకారం ఆ సంస్థ మార్కెట్ విలువ రూ.1.10 లక్షల కోట్లకు చేరుకుంది. ఇదెంత ప్రత్యేకమన్న విషయాన్ని చిన్న ఉదాహరణతో అర్థం చేసుకోవచ్చు. స్టాక్ మార్కెట్ లో నమోదైన కంపెనీలు 5వేలకు పైనే ఉంటాయి. అందులో 100కు పైగా కంపెనీలు మాత్రమే ఈ స్థాయి మార్కెట్ విలువను కలిగి ఉంటాయి. గ్రోకు పోటీగా ఉండే పలు స్టాక్ బ్రోకింగ్ కంపెనీల మార్కెట్ విలువ మొత్తం కలిపితే రూ.70వేల కోట్లకు దగ్గర్లో ఉంటే.. ఒక్క గ్రో మాత్రం అందుకు భిన్నంగా ఏకంగా రూ.1.10 లక్షల కోట్ల మార్కును టచ్ చేయటం



విశేషం. తాజా పరిణామంతో సదరు సంస్థ ఎండీగా వ్యవహరిస్తున్న లలిత్ కేశ్రే సంపద ఏకంగా రూ.9960 కోట్లకు చేరింది. దీంతో లలిత్ సరికొత్త బిలియనీర్ గా అవతరించారు. ఇక్కడే ఆయన బ్యాక్ గ్రౌండ్ తెలిస్తే అసలుసిసలు రియల్ హీరోగా కనిపిస్తారు. ఎందుకంటే..మధ్యప్రదేశ్ లోని మారుమూల గ్రామం లెపా. రైతు ఇంట పుట్టిన లలిత్ చదువు కోసం తాతయ్య వద్దకు వెళ్లాడు. అక్కడ ఇంగ్లిష్ మీడియం స్కూళ్లు లేవు. స్థానిక భాషల్లోనే చదివినా.. జేఈఈలో మంచి ర్యాంకు సాధించి ఐఐటీ బాంబేలో చేరాడు.బ్యాచిలర్స్.. మాస్టర్స్ అక్కడే పూర్తి చేశాడు. ఫ్లిప్ కార్ట్ మాజీ ఉద్యోగులైన హర్ష జైన్.. ఇసాన్ బన్సల్.. నీరజ్ సింగ్ లతో కలిసి 2016లో ఆన్ లైన్ స్టాక్ బ్రోకింగ్ ప్లాట్ ఫామ్ "గ్రో" ను ఏర్పాటు చేశారు. అదే అతని జీవితంలో కీలక మలుపునకు కారణమైంది. అతడి ప్రయత్నానికి పలువురు ఇన్వెస్టర్లు దన్నుగా నిలవటంతో 2025 మార్చి 31 నాటికి రూ.4056 కోట్ల ఆదాయంపై రూ.1824 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. ఇదే సమయంలో నవంబరు 4 నుంచి 7 వరకు ఐపీవోకు వచ్చారు. రూ.100 ధర చొప్పున షేర్లను గ్రో కంపెనీ మదుపర్లకు కేటాయించింది. ఈ షేర్లు 12న లిస్ట్ అయ్యాయి. 17వ తేదీ నాటికి రూ.178.23కు చేరుకున్నాయి. నాలుగు ట్రేడింగ్ రోజుల్లోనే ఈ షేరు పొందిన వారికి 78 శాతం ప్రతిఫలం సొంతమైంది. అదే సమయంలో సంస్థ మార్కెట్ విలువ రూ.లక్ష కోట్లను అధిగమించింది. ఇంతటి అరుదైన విజయాన్ని సొంతం చేసుకున్న వ్యక్తి నేపథ్యాన్ని.. అతడు పడిన శ్రమ.. నిజాయితీతో అతను సొంతం చేసుకున్న విజయాన్ని చూస్తే.. అసలుసిసలు రియల్ హీరోగా చెప్పక తప్పదు. రానున్న రోజుల్లో అతను మరిన్ని విజయాల్ని సొంతం చేసుకుంటారని ఆశిద్దాం.

# వామ్మో.. ఇదేం అత్తరా బాబు? కూతురి కాపురానికే ఎసరు!


ఈ అరాచక ఉదంతం గురించి వింటే ఇదేం పోయేకాలం? అని అనుకోకుండా ఉండలేం. ఒక అత్త బరితెగింపు షాక్ తినేలా చేసింది. అలా అని ఈ ఉదంతం అక్కడెక్కడో కాదు.. తెలుగు రాష్ట్రంలోని తిరుపతి జిల్లాలో చోటు చేసుకుంది. బంధాలకు.. అనుబంధాలకు పాతర వేస్తూ.. విలువలకు సమాధి కడుతున్న ఇలాంటి ఉదంతాలు ఇప్పుడు వినేందుకే వికారంగా మారుతున్నాయి. అసలేం జరిగిందంటే.. తిరుపతి జిల్లాలోని కేవీబీపురం మండలానికి చెందిన పద్దెనిమిదేళ్ల బాలుడు.. పదిహేనేళ్ల బాలికను ఐదు



నెలల క్రితం ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. ఇదే ఒక దారుణ నేరమైతే.. ఈ జంటతోనే భర్త పోయిన బాలిక తల్లి (40) కూడా వీరితోనే కలిసి ఉంటోంది. కొన్నాళ్లుగా గుట్టుచప్పుడు కాకుండా అల్లుడితో వివాహేతర సంబందాన్ని ఏర్పడింది. శుక్రవారం భార్య పక్కనే ఉండగా వారిద్దరూ పెళ్లి చేసుకోబోయారు. కూతురు నిద్రపోతున్న వేళ.. అల్లుడి చేత తాళి కట్టించుకునే ప్రయత్నం చేయటం.. దీంతో భర్తను బాలిక అడ్డుకునేందుకు ప్రయత్నించింది. దీంతో ఆగ్రహంతో ఊగిపోయిన ఆమె తల్లి..భర్త కలిసి ఆమెపైకి దాడికి దిగారు. రోకలి బండతో తల మీద కొట్టటంతో ఆమె పెద్ద ఎత్తున కేకలు వేసింది. దీంతో.. స్పందించిన స్థానికులు ఆమెను కాపాడారు. అనంతరం అత్త.. అల్లుడి ఘనకార్యం గురించి తెలుసుకున్న వారు.. ఆగ్రహంతో ఊగిపోతూ.. వారిద్దరికి దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. ఈ సిత్రమైన కేసు పోలీసులు సైతం షాక్ తిన్న పరిస్థితి. స్థానికంగా ఈ ఉదంతం పెను సంచలనంగా మారింది.

# అమెరికాపై భారతీయుల పునరాలోచన... మరో దేశం వెల్ కమ్ మెసేజ్ ఇదే!

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్-1బీ వీసా కఠిన చర్యల వార్తలు ముఖ్యాంశాలుగా వచ్చే వరకు.. అమెరికాలో కంప్యూటర్ సైన్స్ స్కాలర్ షిప్ పొందిన తర్వాత తన బ్యాగులను సర్దుకుంటోంది భారతీయ సమాజం. అయితే తాజాగా ఆ ప్రణాళికలను పలువురు భారతీయులు రద్దు చేసుకుంటున్నారని అంటున్నారు. వలసదారులపై ట్రంప్ చేస్తున్న నిరంతర దాడి వారిని వేరే గమ్యస్థానాలకు తీసుకెళ్లేలా చేస్తోందనే కామెంట్లు వినిపిస్తున్నాయి. అవును... పెరుగుతున్న అమెరికా వీసా ఆంక్షల కారణంగా ప్రపంచ స్థాయి విద్య, లాభదాయకమైన కెరీర్ లు, మెరుగైన జీవన నాణ్యత అనే అమెరికన్ కల నెరవేరకుండా అడ్డుకుంటుందని.. వారి గమ్యస్థానాలను మారుస్తుందనే చర్చ ప్రధానంగా భారత్ లో బలంగా పెరిగిందని అంటున్నారు. దీనికంతటికీ ప్రధాన కారణం.. రెండోసారి ప్రెసిడెంట్ అయిన తర్వాత వీసాల విషయంలో ట్రంప్ అనుసరిస్తున్న వైఖరే! వాస్తవానికి దశాబ్దాలుగా హెచ్-1బీ వీసా అనేది సరికొత్త జీవితానికి ప్రవేశ ద్వారంగా ఉంది. ఇది.. భారతదేశం, చైనా, ఇతర దేశాల నుండి



యువ ఇంజనీర్లు, వైద్యులు, నర్సులు, శాస్త్రవేత్తలకు వారి వారి చదువును అధిక జీతం ఇచ్చే ఉద్యోగాలుగా, శాశ్వత నివాసానికి అవకాశంగా మార్చడానికి ఒక అవకాశంగా ఉండేది. అయితే... గత వారం ట్రంప్ కొత్త వీసా దరఖాస్తులకు పెంచిన ఫీజులు పునరాలోచనలో పాడేస్తున్నాయి. ట్రంప్ ఇటీవల కొత్త వీసా ధరఖాస్తుకు %వి%1,00,000 ఖర్చవుతుందని వెల్లడించిన సంగతి తెలిసిందే. ఈ సమయంలో... మద్దతుదారులు హెచ్-1బీ వీసాలు కీలకమైన ప్రతిభను తీసుకురావడానికి కారణమని చెబుతుండగా.. ట్రంప్ మాత్రం ఇది వేతనాలను అణిచివేస్తుందని, అర్హత కలిగిన అమెరికా కార్మికులను పక్కనపెడుతుందని వాదిస్తున్నారు. ఈ ఆలోచనలే భారతీయుల పునరాలోచనకు కారణాలని అంటున్నారు.

**భారతీయులకు జర్మనీ ఆహ్వానం!:** హెచ్1బీ వీసా ఫీజును అమెరికా ప్రభుత్వం లక్ష డాలర్లకు పెంచడం పెను సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పలు దేశాలు భారతీయ నిపుణులను ఆకర్షించే పనిలో పడ్డాయి. ఇందులో భాగంగా నైపుణ్యం కలిగిన భారతీయులను తమ దేశంలోకి ఆహ్వానిస్తూ భారత్ లోని జర్మనీ రాయబారి ఫిలిప్ అకెర్ మన్ ఇటీవల పోస్టు పెట్టారు. ఇందులో భాగంగా... అత్యంత నైపుణ్యం కలిగిన భారతీయులందరికీ ఇది మా ఆహ్వానం అని మొదలుపెట్టిన ఆయన... జర్మనీ దాని స్థిరమైన వలస విధానాలను కలిగి ఉందని.. దీంతో పాటు ఐటీ, సైన్స్, సాంకేతిక రంగాల్లో భారతీయులకు మంచి ఉద్యోగావకాశాలు కల్పిస్తుందని.. తమ దేశంలో పనిచేసే భారతీయులు జర్మన్ ల కంటే ఎక్కువగా సంపాదిస్తున్నారని తెలిపారు.

